
https://vijayamdaily.com
విజయం
పేజీలు : 6
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం/జనవరి/7/2023
https://vijayamdaily.com



# 'అమాత్యుల' మాటలు ఎవరికి గుణపాలు?



'పాలేరు' లో కందాళ వైపు 'కారు' నేతలు
మరోసారి పోటీ చేస్తారని స్పష్టం చేస్తున్న మంత్రులు
కందాళ గెలుపును ఆపేదెవ్వరు..? అంటూ
మంత్రి వేముల సంచలన వ్యాఖ్యలు
స్థానిక ఎమ్మెల్యేలకే నా సపోర్ట్ అంటూ
ప్రకటించిన మంత్రి పువ్వాడ
తుమ్మల ఊసేత్తని ప్రజాప్రతినిధులు
నియోజకవర్గంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

2లో..



(కూసుమంచి-విజయంన్యూస్)

గి ఏడాది జరగబోతున్న ఓట్లపండుగకు పాలేరు నియోజకవర్గంలా గులాల(గులాబీ)పార్టీలో ఎవ్వలు పోటీ చేస్తరు..? వాళ్లే పోటీ చేస్తరా..లేదంటే ఎర్రజెండోళ్లు పోటీ చేస్తరా..? గులాల పార్టీలో టిక్కెట్ ఎవలికి ఇస్తరో..? ఒక్కాయనేమో పోయిన సారి ఓడిపోయినాయన నాయకుడు గిప్పుడు మస్తుగా ప్రయత్నం చేస్తండూ.. మరోక్కాయనేమో గెలిచిని నాయకుడు..గిప్పుడు నాదే సీటంటున్నడు.. గీ సందులో సడేమియా అన్నట్లు పోయిన సారి టిక్కట్

## పాలేరులో కందాళ గెలుపు ఆపగలరా..?

-మోడీ కోవర్టులు ఉపేందర్ రెడ్డిని ఏం పీకలేరు
-పాలేరు అభివృద్ధికి మేమంతా సహాయం చేస్తాం
-సీఎం కేసీఆర్ కు కందాళ అంత్యత సన్నిహితుడు
-సంచలన వ్యాఖ్యలు చేసిన మంత్రి ప్రశాంత రెడ్డి
-పదికి పది సీట్లు గెలిచి సీఎం కు కానుకగా ఇస్తాం
-ధీమా వ్యక్తం చేసిన మంత్రి
పువ్వాడ అజయ్ కుమార్
-కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ దేశంలోనే
నెంబర్ వన్ : నామా నాగేశ్వరరావు
-దేశమంతా తెలంగాణ వైపు
చూస్తోంది: గాయత్రి రవి
-పాలేరు నియోజకవర్గంలో విస్తృతంగా
పర్యటించిన మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీలు
-పలు అభివృద్ధి పనులకు
శంకుస్థాపన చేసిన మంత్రులు

4లో







## ఫిరాయించిన ఎమ్మెల్యేలను వదిలేదే లేదు

ఆ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలి
స్పీకర్ కు వినతి చేసిన పట్టించుకోలేదు
ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసిన రాష్ట్ర ప్రభుత్వం
సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

2లో



## ఖమ్మం కాంగ్రెస్ కు షాకిచ్చిన కార్పోరేటర్

గులాబీ గూటిలో చేరిన 60వ
డివిజన్ కార్పోరేటర్
కందువ కప్పి స్వాగతించిన మంత్రులు

2లో



# 'అమాత్యుల' వ్యాఖ్యలు ఎవరికి గుణపాలు.?

(కూసుమంచి-విజయంన్యూస్)

రానాయిన మస్తుగా ప్రయత్నం చేస్తున్నడంటా..? గీ ముగ్గురిలో ఎవలికి టిక్కెట్ అస్తది..? ఎవలు పోటీ చేత్తరు..? కేసీఆర్ ఎవలికి సీటిస్తడు..? దునియా అంతట గిదే చర్చ.. ఎక్కడ చూసిన, ఏ రచ్చబండల చూసిన గిదే మాట.. పాలేరులో ఎవలు పోటీ చేస్తరు..? రాజశేఖర బిడ్డ వత్తదంటగా..? ఇగో ఆమె పోటీ చేస్తే ఇక పాలేరులో మస్తు పైసలే.. ఏమి గిరాకి ఉంటది పాలేరోళ్లకు అంటూ చర్చ జరుగుతుంది.. గి సంగతి ఓడిసిపోని కానీ.. అసలు గిప్పుటి పంచాయతీ అంతా 'గులాల' పార్టీవోళ్లదే కదా..? గదేందో చూద్దాం..

గి ఏడాది జరగబోతున్న ఓట్లపండుగకు పాలేరు నియోజకవర్గంలా గులాల(గులాబీ)పార్టీలో ఎవ్వలు పోటీ చేస్తరు..? వాళ్లే పోటీ చేస్తరా..లేదంటే ఎర్రజెండోళ్లు పోటీ చేస్తరా..? గులాల పార్టీలో టిక్కెట్ ఎవలికి ఇస్తరో..? ఒక్కాయనేమో పోయిన సారి ఓడిపోయినాయన నాయకుడు గిప్పుడు మస్తుగా ప్రయత్నం చేస్తండూ.. మరోక్కాయనేమో గెలిచిని నాయకుడు..గిప్పుడు నాదే సీటంటున్నడు.. గీ సందులో సడేమియా అన్నట్లు పోయిన సారి టిక్కట్ రానాయిన మస్తుగా ప్రయత్నం చేస్తున్నడంటా..? గీ ముగ్గురిలో ఎవలికి టిక్కెట్ అస్తది..? ఎవలు పోటీ చేత్తరు..? కేసీఆర్ ఎవలికి సీటిస్తడు..? దునియా అంతట గిదే చర్చ.. ఎక్కడ చూసిన, ఏ రచ్చబండల చూసిన గిదే మాట.. పాలేరులో ఎవలు పోటీ చేస్తరు..? రాజశేఖర బిడ్డ వత్తదంటగా..? ఇగో ఆమె పోటీ చేస్తే ఇక పాలేరులో మస్తు పైసలే.. ఏమి గిరాకి ఉంటది పాలేరోళ్లకు అంటూ చర్చ జరుగుతుంది.. గి సంగతి ఓడిసిపోని కానీ.. అసలు గిప్పుటి పంచాయతీ అంతా 'గులాల' పార్టీవోళ్లదే కదా..? గదేందో చూద్దాం..

**ఇది కూడా చదవండి: పొంగులేటికి బిగ్ షాక్**

పాలేరు నియోజకవర్గంలో గులాబీ పార్టీ నుంచి మస్తు మంది పోటీ బడుతున్నరు. ఒక్కేళ్లేమో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మరోక్కేళ్లి సిట్టింగ్ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఇంకోక్కేళ్లి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పోటిపడుతున్నరు. ఇక గోడమీద ఎమ్మెల్సీలు తాతామధు, పల్లా రాజేశ్వరరెడ్డి ఉన్నట్లు మస్తు ప్రచారం అయితాంది. ఇగ అట్లనే ఓ కాంట్రాక్టర్ కూడా టిక్కెట్ కోసం మస్తు ప్రయత్నం చేస్తున్నడంటా..? వాళ్లసంగతేమో కానీ.. తుమ్మల నాగేశ్వరరావు, కందాళ ఉపేందర్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎవలికి వాళ్లు మస్తు ప్రయత్నాలు చేస్తున్నట్లు జోరుగా ప్రచారం అయితాంది.

ఈ క్రమంలో ఆ ముగ్గురు నేతలు వేరోచోటవేరోచోట అందరు కలుసుకునుడు అనే కార్యక్రమం పెట్టింగ్రి. కొత్త ఏడాది అంటూ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం పెట్టుకున్న ఆ ముగ్గురు వాళ్లం జనబలం ఎంతో చూపించుకుంగ్రూ. రాజకీయ విందులు..పల్లెపల్లెన పర్యటనలు చేస్తున్నరు. ఎవలికి తోచినంత పైసలను ప్రజలకు పంచుతున్నరు. చావులకు, బతుకులకు, దవకానలకు, గుడ్లకు, బడ్లకు మస్తు పైసలిస్తున్నరు. జనంను కాకపట్టే పనులన్ని మస్తు చేస్తున్నరు. గిదంతా ఎన్నికలకు ఏడాది ఉండగానే పల్లెల్లో ఎన్నికల సందడి షూరు అయ్యింది. దీంతో పాలేరు నియోజకవర్గం రాష్ట్రంలోనే హాట్ టాఫిక్ అయ్యింది.. అయితే ఇంత జరుగుతున్న సందర్భంలో అమాత్యులు అందరు ఆశ్చర్యపోయే ప్రకటనలు చేస్తున్నరు. ఇగో మేమేట్ల ఇంకోక్కలకు సపోర్ట్ చేస్తం.. బరాబర్ సిట్టింగ్ లకే చేస్తం..

**ఇది కూడా చదవండి: ప్లాన్-బీ దిశగా పొంగులేటి**

వాళ్లతోనే మేముంటం అంటూ ప్రకటనలు చేస్తున్నరు. వాళ్లు చేసిన మాటలు ఇప్పుడు గులాబీ పార్టీల మస్తులొల్లి చేయిస్తున్నయ్.. గిట్లేట్ల అంటరు.. టిక్కెట్ వాళ్లకేట్ల ఇస్తరు.. ఇష్టముంటే ఉంచుకోర్రి.. లేకుంటే ఎళ్లగొట్టుర్రి.. మా సార్ కు టిక్కెట్ ఇస్తరా..ఇయ్యరా..? అంటూ ఆ నేతల మనుషులు మస్తుగరం గరం అయితుంగ్రూ. ఒక్క సారి ఆ సార్లు ఏమన్నరో చూదాం.

**ఎమ్మెల్యేలకే మా సపోర్ట్: మంత్రిపువ్వాడ**

గత రెండు రోజుల క్రితం కొత్తగూడెం నియోజకవర్గంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యటన జరిగింది. అక్కడ ఆయన మస్తు పైసలతో అభివద్ది పనులకు భూమిపూజలు చేసింగ్రు. ఆ తరువాత ఆయన మాట్లాడుతూ మేమంతా సిట్టింగ్ ఎమ్మెల్యేలకే సపోర్టు చేస్తం. మీ నియోజకవర్గంల అన్ని గ్రామాలకు మస్తు పైసలిస్తం. ఊళ్లు ఊళ్లన్ని బాగు చేస్తం. మస్తు అభివద్ది చేస్తం. మీ ఎమ్మెల్యేను మేము అక్కున చేర్చుకుంటం. మస్తు పనులిస్తం. మీ ఊళ్లకు రోడ్లేయిస్తం.. ప్రజలందరు సర్కార్ పథకాలను ఇస్తం. అయితే మీరు చేయాల్సిందల్లా మీ ఎమ్మెల్యేలకు రాబోయే అన్నికల్లా సపోర్టు జేసుడే.

**ఇది కూడా చదవండి: విద్వేషాలు పెంచే రాజకీయాలు తగవు: తమ్మినేని**

అంటూ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన గిట్లమాట్లాడుటతో ఓడిపోయినోళ్లంతా మస్తు గరమైయ్యింగ్రు.. గిదేంది పెద్ద సారు గిట్టన్నడు అని అనుకున్నరు. అదంతా ఓడిసిపోక ముందే మరో మంత్రి సారూ అదిరిపోయే ప్రకటన చేసిండూ.. పాతోళ్లందరికి ఇక ఉత్తిదే.. ఇప్పుడునోళ్లదే రాజ్యమన్నట్లు చెప్పిండు.. ఆయనేమన్నడో ఒక సారి చూద్దం

**కందాళ గెలుపును ఎవరైనా అపగలరా..?: మంత్రి ప్రశాంత్ రెడ్డి**

పాలేరు నియోజకవర్గంలో శుక్రవారం పర్యటించిన అమాత్యుడు వేముల ప్రశాంత్ రెడ్డి సంచలన మాటలు అన్నడు. పాలేరు నియోజకవర్గంలో మందిబలమున్న నాయకులు ముగ్గురు రేసులో ఉండగా పుటుక్కున ఆయన పెద్ద మాటఅనేసిండు. కందాళ గెలుపను ఎవరైనా ఆపగలరా..? మోదీ కోవర్టులు, ఆయన మద్దతుతో వస్తున్న వేరే పార్టీవోళ్లు కందాళను ఏం పీకలేరంటూ సంచలన వ్యాఖ్యలు చేసిండూ. గి మాటలు ఆయనకు తెలిసి అన్నడో..? తెలియక అన్నడో ఏమో తెలియదు కానీ.. గా మాటలు గిప్పుడు దునియా అంతట రింగురింగున పిట్టగూటిలో పోడుగు గూటిలో, సెల్లిపోన్ల తిరుగుతున్నది. ఈ మాటల ఫలితంగా ఖమ్మం జిల్లాలోనే అత్యంత జనబలం ఉన్న నాయకులు ఆలోచనలో పడే అవకాశలు మస్తుగా కనిపిస్తున్నయ్.

**ఇది కూడా చదవండి: పొంగులేటి నిర్ణయమేంటి..? ఆయన మాటలో అంతర్యమేంటి..?**

గిదేంది గిట్లన్నడు.. పెద్దసారూ ఎమైనా వీళ్లకు చెప్పిండా..? వాళ్లకు టిక్కెట్ ఇస్తున్నరా..? ఇస్తే మనసంగతేంటీ..? అనే విధంగా మిగిలిన ఇద్దరు ప్రధాన నాయకులు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.. ఇక గిదట్లుంచితే ఎమ్మెల్సీలు, ఇద్దరు ఎంపీలు కూడా సిట్టింగులకే సపోర్టు చేస్తన్నట్లు కనిపిస్తోంది.. వీళ్లంతా ఐకంగా ఉంటూ అందరు ఏ కార్యక్రమం చేసిన కలిసి ఒక వేదికపైకి వస్తుండటంతో వాళ్ల బలం కూడా ఎమ్మెల్యేలకే ఉన్నట్లుగా కనిపిస్తాంది. గయతే గత నెల రోజులుగా జరుగుతున్న మంత్రుల కార్యక్రమంలో ఎక్కడ కూడా మాజీల యాస గాని.. మాజీల ద్యాసగాని, వాళ్ల గురించి పల్లేత్తు మాట కూడా మాట్లాడకపోవడం గమనర్హం. శుక్రవారం కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలంలో జరిగిన పనులు భూమిపూజ కార్యక్రమంలో తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఊసే ఎత్తకపోవడం పట్ల కొంత విస్మయం కు గురిచేసినప్పటికి వాళ్ల మౌనం ఆలోచించదగ్గ విషయంగానే పరిగణించాల్సిన అవసరం ఉంది. గిదే జరిగితే మాజీలు చాప సదురుకోవాల్సిన అవస్యకత వస్తుందనే కొంత మంది పెద్ద నాయకులు, విశ్లేషకులు చెబుతున్నరు. మొత్తానికి పాలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేకు టిక్కెట్ అత్తదా..? రాదా..? తర్వాత సంగతి కానీ.. మంత్రులు ప్రకటనలు మాత్రం పాలేరు నియోజకవర్గ ప్రజలను మస్తు గందరగోళానికి గురి చేస్తుంది.. నాయకులకైతే తలబొప్పిగట్టే పరిస్థితి వస్తుందనిపిస్తోంది. చూద్దాం.. రాబోయే రోజుల్లా అమాత్యుల సపోర్టు ఎవలికి ఉంటది.. సీఎం కేసీఆర్ ఆశీర్వదం ఎవలికి ఇస్తడో వేచి చూడాల్సిందే.

# ఫిరాయించిన ఎమ్మెల్యేలను వదిలేదే లేదు

(ఖమ్మంప్రతినిధి-విజయన్యూస్)

కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి కొద్ది రోజులకే పార్టీ ఫిరాయించి అధికార పార్టీలో చేరిన ఎమ్మెల్యేలను వదిలేదని లేదని, కచ్చితంగా చర్చలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని సీఎల్పీ నేత, మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్ లోని సీఎల్పీ వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ అధికార ఆర్థిక ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ నుంచి ఫిరాయింపు చేసిన 12 మంది ఎమ్మెల్యేలపై సమగ్ర విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఆ 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపు చేసిన సమయంలో స్పీకర్ కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని, సీఎల్పీ నేతగా నేను, ఆనాడు శాసనమండలి నేతగా ఉన్న షబ్బీర్ అలీ ఇద్దరం కలిసి స్పీకర్ ఇంటికి వెళ్లి ఫిర్యాదు చేశామని అన్నారు. పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారంగా కాంగ్రెస్ పార్టీ నుంచి టిఆర్ఎస్ లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ ని కోరడం జరిగిందని పేర్కొన్నారు. స్పీకర్ ఉద్దేశపూర్వకంగా మేము ఇచ్చిన ఫిర్యాదుపై నిర్లక్ష్యం చేశారని, పట్టించుకోకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని ప్రభుత్వ పార్టీకి వంతపాడారని ఆరోపించారు. టిఆర్ఎస్ లో చేరిన 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కట్టకట్టుకొని ఒకసారి చేరలేదు విడతల వారీగా చేరారని, విడుతల వారీగా వెళ్లిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను టిఆర్ఎస్ ఎల్పీలో విలీనం చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించడం ఫిరాయింపుల చట్టం ఉల్లంగనేనని, రాజకీయ కక్ష సాధింపుల్లో బాగంగా టిఆర్ఎస్ 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకొని ఫిరాయింపుల చట్టాన్ని నవ్వుల పాలు చేసిందన్నారు. పార్టీ ఫిరాయింపులపై సమగ్రమైన విచారణ జరిగపి చర్యలు తీసుకునేంతవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని అన్నారు. భవిష్యత్ కార్యాచరణ తీసుకుంటామని, వాళ్లను వదిలేదే లేదన్నారు.

# పిఆర్టియు టిఎస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన జడ్పిటిసి శ్రీలత

**బూర్గంపహాడ్, డిసెంబర్ 06(విజయం న్యూస్ )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం జడ్పీఎస్ఎస్ మోరంపల్లి బంజర పాఠశాలలో ముఖ్య అతిథిగా హాజరై పిఆర్టియు టిఎస్ బూర్గంపాడు మండల పాకెట్ క్యాలెండరు ను,పిఆర్టియు టిఎస్ వాల్ కేలండర్ను , పిఆర్టియు టిఎస్ స్టిక్కర్స్ ను ఆవిష్కరించిన జడ్పీటీసీ శ్రీలత.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డివి,ప్రధాన కార్యదర్శి రవి,జడ్పీఎస్ఎస్ మోరంపల్లి బంజర పాఠశాల హెచ్.ఎం కేవీ,మండల అధ్యక్షులు శంకర్,ప్రధాన కార్యదర్శి మంగయ్య, రాష్ట జిల్లా,మండల, బాధ్యులు, మండల ప్రాథమిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .




# ఖమ్మం కాంగ్రెస్ కు షాకిచ్చిన కార్పోరేటర్

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

కాంగ్రెస్ పార్టీకి షాకుల మీద షాక్ లు తగులుతూనే ఉన్నాయి.. ఇప్పటికే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్, జూనియర్ అంటూ రెండు వర్గాలుగా విడిపోయి పోట్లాటపడుతుంటే, దిగువున ఉన్న ప్రజాప్రతినిధులు వారి దారి వారు చూసుకుంటున్న పరిస్థితి ఏర్పడింది.. కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి అధికార పక్షాన చేరిపోతున్నారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 60 డివిజన్ పరిధి కార్పోరేటర్ నిరంజన్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి గులాబీ గూటిలో చేరిపోయారు. ఆయన శుక్రవారం ఇద్దరు మంత్రుల సమక్షంలో పార్టీలో చేరగా మంత్రులు ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్,పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కండువ కప్పి స్వాగతం పలికారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఒక వైపు రాష్ట్రం మొత్తం గులాబీ వైపు ఫలితాలు వస్తున్న క్రమంలో గత కొద్ది నెలల క్రితం జరిగిన ఖమ్మం కార్పోరేషన్ ఎన్నికల్లో అందుకు భిన్నంగా ఫలితాలు వచ్చాయి.. మొత్తం 60 స్థానాలకు గాను సుమారు 12 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. అందులో ఇద్దరు కార్పోరేటర్లు గెలిచిన కొద్ది రోజులకే కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి గులాబీ గూటిలో చేరిపోయారు. అనంతరం మరికొద్ది రోజుల తరువాత మరో కార్పోరేటర్ గులాబీ పార్టీలో చేరగా, ప్రస్తుతం కొద్దినెలల నుంచి కొందరు కార్పోరేటర్లు నిశబ్ధం మెయింటెన్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో హాజరుకావడం లేదు. అయితే అందులో 60వ డివిజన్ కార్పోరేటర్ తన కాంగ్రెస్ పార్టీ కి గుడ్ బై చెప్పి శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అయితే జాతీయ పార్టీగా అవిర్భవించిన అనంతరం ఖమ్మం జిల్లా నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన మొటమొదటి కార్పోరేటర్, ప్రజాప్రతినిధి నిరంజన్ కావడం గమనర్హం. ఈ సందర్భంగ నిరంజన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివద్ది, సంక్షేమ పథకాలకు అకర్షితుడనై, పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేస్తున్న అభివద్ది పనులకు అకర్షితుడనై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. 60వ డివిజన్ అభివద్ది కోసం పార్టీలో చేరానని, అడగ్గానే అతిపెద్ద రోడ్డును మంజూరు చేసిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి, అలాగే మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు. 60వ డివిజన్ డెవలఫ్ మెంట్ కోసం సహాకరించాలని కోరారు.

# గోదావరి వరద ముంపు బాధితులకు,ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

### పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్మల




**బూర్గంపహాడ్, డిసెంబర్ 06(విజయం న్యూస్ )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గం పహాడ్ మండలం మణుగూరు - కొత్తగూడెం ప్రధాన రహదారి ప్రక్కన ప్రభుత్వ భూమిలో వరద బాధితులు,ఇండ్లు లేని నిరుపేదల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం జరిగినది.పోరాట కమిటీ నాయకుడు ఎట్టి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్మల మాట్లాడుతూ కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 10 లో గల ప్రభుత్వ భూమిని వరద ముంపు బాధితులకు,ఇండ్లు లేని నిరుపేదల నివాస స్థలాలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2022 జులై 17 న ముఖ్యమంత్రి బాధితులకు ఇచ్చిన శాశ్వత పరిష్కారం హామీని వెంటనే నెరవేర్చాలని కోరారు.బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ పరిసర ప్రాంతాలలోని ప్రభుత్వ భూమిని శాశ్వత ఇంటి స్థలాలకు కేటాయించాలని, పినపాక,భద్రాచలం నియోజకవర్గం లోని ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని అన్నారు. రెవెన్యూ,ఫారెస్ట్ భూముల మధ్య సరిహద్దులను నిర్ణయించాలన్నారు.సొంత స్థలం ఉన్నవారికి మూడు లక్షలు ఆర్థిక సహకారం హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.వీరు చేస్తున్న నిరవధిక నిరసన పోరాటానికి ప్రగతిశీల మహిళా సంఘం పూర్తి మద్దతు తెలియజేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ హుక్ల, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పెద్దగోని ఆదిలక్ష్మి, నాయకులు పున్నంచంద్ , జక్కం కొండలరావు, ముత్యాల సత్యనారాయణ, ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు ఎట్టి లక్ష్మణ్, కొమరం సుజాత, కొమరం భద్రమ్మ, సున్నం భూలక్ష్మి, గజ్జల అలివేలు, పర్సిక రమణ, కురసం రవీందర్, చిడుం ప్రశాంత్, సూరబాక అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# ప్రమాదం జరిగితేనే పట్టించుకుంటారా

## భయం - భయంగా ప్రయాణం

**ఏన్కూరు, జనవరి 6 (విజయం న్యూస్)**
మండల పరిధిలోని టి.ఎల్ పేట గ్రామం దగ్గర ప్రధాన రోడ్డుకు ఉన్న చెప్టా దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. వరదల మూలంగా ఈ చెప్టా చాలావరకు దెబ్బతిని ప్రమాదం పొంచి ఉండడంతో వాహనదారులు ఈ రోడ్డు గుండా భయం భయంగా ప్రయాణిస్తున్నారు. రాత్రి వేళలో ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారింది ఏన్కూర్ నుంచి తిమ్మారావుపేట, ఖమ్మం ఇతర ప్రాంతాలకు ఈ రోడ్డు గుండానే నిత్యం వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. ఏ క్షణమైనా ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఏమాత్రం ఆదమరిచి ప్రయాణించిన ప్రమాదం జరిగినట్లే. సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని వాహనదారులు అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం ఆర్ అండ్ బి అధికారి ప్రవీణ్ ను వివరణ కోరగా బాక్స్ కల్వర్టు మంజూరు అయిందని, టెండర్లను పిలుస్తామని పనులు త్వరలోనే మొదలు పెడతామని తెలిపారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### సిఐటియు మండల కన్వీనర్ తిరుపతయ్య




**బూర్గంపహాడ్, డిసెంబర్ 06(విజయం న్యూస్ )**
దేశవ్యాప్తంగా 72 స్కీముల్లో పనిచేస్తున్న కోటి మంది స్కిం వర్కర్లని పర్మినెంటు చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ,కనీస వేతనం 26 వేలు చెల్లించాలని సిఐటియు మండల కన్వెనర్బర్ బర్ల తిరుపతయ్య డిమాండు చేశారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్కీముల రక్షణ ,స్కిం వర్కర్ల హక్కుల సాధనకై సిఐటియు భారత కమిటి ఇచ్చిన పిలుపులో బాగంగా నేడు తహశీల్దార్ కార్యలయం ముందు అంగన్వాడి , ఆశ ,మిడ్డేమిల్స్ వర్కర్లు నిరసన తెలియజేసి తహశీల్దార్ కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు.వారి డిమాండ్స్ ని ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అనసూయ,పద్మ ,వెంకటలక్ష్మి ,విజయలక్ష్మి ,పుష్ప పుల్లమ్మ కనితి బాల కుమారి మండల అంగన్వాడి ,మధ్యాహ్న భోజన కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

# అసభ్యకరంగా మాట్లాడిన వ్యక్తిపై కేసు

**ఏన్కూర్, జనవరి 6 (విజయం న్యూస్)**
బస్సులో ఓ మహిళ పట్ల అసభ్యకరంగా మాట్లాడిన వ్యక్తిపై కేసు నమోదైన సంఘటన ఇది. స్థానిక పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం నుంచి భద్రాచలం వెళుతున్న బస్సులో ప్రయాణిస్తున్న ఎటపాక కు చెందిన మహిళ పట్ల పాల్వంచకు చెందిన బాలయ్య అనే వ్యక్తి అసభ్యకరంగా మాట్లాడుతూ, వేధింపులకు పాల్పడ్డాడు. తోటి ప్రయాణకులతో ను వాదనకు దిగడంతో ఏన్కూర్ పోలీస్ స్టేషన్ వద్ద బస్సు ఆపి ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు ఎస్సై సాయి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా బస్ పాస్‌ల పంపిణీ

**కల్లూరు జనవరి06 (విజయం న్యూస్)**
ఎర్రబోయినపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ కల్లూరు వారి ఆధ్వర్యంలో 90మంది దివ్యాంగులకు ఉచితంగా బస్సు పాసులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చలవాది నగేష్,దారాసురేష్,సభ్యులు పోపూరి కృష్ణ,ఆర్టీసీ కిన్నెర ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



# యూసుఫ్ కప్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్ఐ సంతోష్



**బూర్గంపహాడ్, డిసెంబర్ 06(విజయం న్యూస్ )**
మండల కేంద్రంలో గత 15 సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన తన మిత్రునికి జ్ఞాపకార్థంగా బూర్గంపహాడ్ యూత్ నిర్వహిస్తున్నటువంటి యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ని బూర్గంపాడు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా ఒక మిత్రుని జ్ఞాపకార్థంగా టోర్నీ నిర్వహించడం అభినించదగిన విషయమని,ఈ విషయంలో బూర్గంపాడు యూత్ ఆదర్శంగా నిల్చారని అన్నారు.అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ఈ సంవత్సరం కూడా 12.01.2023 నుండి 18.01 2023 వరకు నిర్వహించనున్నామని తెలియజేయుచున్నాము అని అన్నారు .ఈ టోర్నమెంట్ లో విన్నర్స్ గా నిలిచినా టీం కు క్యాష్ ప్రైజ్ మనీ 30000 గా,రన్నరస్ క్యాష్ ప్రైజ్ మని 15000 గా నిర్ణయించినట్టు తెలిపారు.ఇంకా పూర్తి వివరాల కొరకు 9550846414 సంప్రదించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యండి సోహెల్ పాషా,గోనెల సర్వేశ్వరరావు, గోనెల నాని,భజన సతీష్. బొల్లు రవి,అబ్దుల్ సలీం, భజన ప్రసాద్,మంద ప్రసాద్. సారధి,సత్తిపండు,బబ్బు తదితరులు పాల్గొన్నారు

# గిరిజన చిన్నారులకు దుస్తులు, పలకలు పంపిణీ

### -గ్రామస్తులకు అన్నదానం

**ఏన్కూరు, జనవరి 6 (విజయం న్యూస్)**
మండల పరిధిలోని కొత్త మేడేపల్లిలో శుక్రవారం శెట్టిపల్లి నారాయణ బసవమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిన్నారులకు దుస్తులు, పలకలు పంపిణీ చేశారు. గ్రామస్తులకు అన్నదానం చేశారు. పాఠశాలకు అవసరమైన బల్లాలు, ప్లాస్టిక్ కుర్చీలు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు శెట్టిపల్లి శైలజ, సభ్యులు శెట్టిపల్లి రామారావు, కొండపల్లి నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, ఎంపీటీసీ లక్ష్మానాయక్, ఆవుల నరసయ్య, కొవ్వూరి నాగేశ్వరరావు, దొంతే బోయిన నాగేశ్వరరావు, గంగరాజు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, జయరాం తదితరులు పాల్గొన్నారు.



# భూషయ్యకు పలువురు నివాళులు

**ఏన్కూరు, జనవరి 6 (విజయం న్యూస్)**
మండల పరిధిలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన కోపేల భూషయ్య (97) మృతదేహాన్ని శుక్రవారం పలువురు సందర్శించి నివాళులర్పించారు. భూషయ్య కుమారుడు రామారావు ఏన్కూర్ లో గ్రామీణ వైద్యుడిగా పనిచేస్తున్నారు. కోడలు శ్యామల ఏన్కూరు జడ్పిటిసి సభ్యురాలిగా పని చేశారు. దీంతో భూషయ్య మృతదేహాన్ని బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు ధారావత్ రాంబాబు, ప్రసాద్ లు సందర్శించి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్, ఎంపీపీ వరలక్ష్మి, టిడిపి నాయకులు సాంబశివరావు, జీవన్ కుమార్, తాళ్లూరి అప్పారావు, శివయ్య తదితరులు నివాళులర్పించారు. గ్రామీణ వైద్యులు తమ సంతాపం వ్యక్తం చేశారు.



# పాలేరులో కందాళ గెలుపు ఆపగలరా..?

**(కూసుమంచి, ఖమ్మం రూరల్-విజయంన్యూస్)**

పాలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని ఓడించగలిగే వారు ఉన్నారా..? ఆయన గెలుపును ఎవరైనా అపగలరా..? మళ్లీ గెలిచేది ఆయనే..అందులో ఎంతమాత్రం డౌటే లేదు అంటూ రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి వేమలు ప్రశాంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మొదటి సారి ఎమ్మెల్యే అయ్యారు, ఆయన కొంత పర్వాలేదనుకున్నాము, కానీ ఇక్కడ ప్రజాధరణ చూస్తుంటే కందాళ మాములోడు కాదని అనిపిస్తుందని మంత్రి కొనియాడారు. శుక్రవారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, ఖమ్మంరూరల్, తల్లాడ, కల్లూరు మండలాల్లో పర్యటించారు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్లమెంటరీ పార్టీ నేత నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు గాయత్రి రవి, ఎమ్మెల్సీ తాతామదుసూదన్, ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకటవీరయ్యలతో కలిసి పలు రహదారుల నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రామన్నపేట లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కందాళ ఉపేందర్ రెడ్డి చాలా సౌమ్యుడని, ఆయన ఎంత వరకు మాట్లాడాలో, ఎంతవరకు అవసరమో అంతవరకే మాట్లాడి మా అందరి చేత పనులు చేయించుకుంటాడని అన్నారు. ఆయన మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ నామా నాగేశ్వరరావుతో కలిసి రహదారులను మంజూరు చేయాలని కోరిన వెంటనే వాటిని మంజూరు చేశానని అన్నారు. మేము పాలేరు నియోజకవర్గంలో పర్యటించడానికి వచ్చినప్పుడు ప్రజలు తరలివచ్చి మాకు స్వాగతం పలుకుతుంటే ఆ సంతోషం ఎనలేనిదన్నారు. కందాళ ఉపేందర్ రెడ్డి అభిమానులందరికి ధన్యవాదాలు తెలిపారు.

కందాళ ఉపేందర్ రెడ్డి గెలుపు ఆపగలరా..?

పాలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పనిచేస్తున్న కందాళ ఉపేందర్ రెడ్డి తిరిగి మరోసారి పోటీ చేస్తారని, ఆయన గెలుపును ఎవరైనా ఆపగలరా..? అని ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు. నరేంద్రమోడీ దింపిన మరో పార్టీలకు చెందిన వాళ్లు కావచ్చు(షర్మిళ), మోడీ కోవర్టులుగా మారి రాజకీయాలు చేస్తున్న వారు కావచ్చో కందాళ ఉపేందర్ రెడ్డిని ఓడించగలరా..? అని సవాల్ చేశారు. పాలేరు నియోజకవర్గం కోసం కందాళ ఉఫేందర్ రెడ్డి ఎంతగానో కష్టపడతున్నారని, ఆయన మంత్రులందరి వద్దకు వెళ్లి పనులు మంజూరు చేయాలని కోరుతుండటం సంతోషకరమన్నారు. పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో పాటు వేదికపై ఉన్న ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు అందరి మద్దతు ఉంటుందని, మా అందరి సపోర్టు ఉంటుందని అన్నారు. సీఎం కేసీఆర్ కు కందాళ మంచి సన్నిహితుడు, స్నేహితుడని, ఆయనంటే సీఎంకు చాలా ఇష్టమని అన్నారు. ఆయన ఏ పని అడిగిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ తక్షణమే మంజూరు చేస్తారని, మాలాంటి మంత్రులకు చెప్పి నిధులు కేటాయిస్తారని, అలాంటి మంచి మనిషి పాలేరు నియోజకవర్గానికి లభించాడని అన్నారు. రాష్ట్రం ఇప్పటికే అనేక రంగాల్లో అభివృద్ధిపథకంలో దూసుకపోతుందని, దేశంలోనే అభివృద్ధి రాష్ట్రంగా పేరొందిన తెలంగాణ రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందాలంటే సీఎం కేసీఆర్ మరోసారి సీఎంగా ఉండాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ప్రజలందరు ప్రజల కోసం నిరంతరం శ్రమికులై పనిచేసే సీఎం కేసీఆర్, ఆయన టీమ్ ను కచ్చితంగా గెలిపించాలని, మద్దతు తెలిపాలని కోరారు.

పదికి పది సీట్లు గెలుస్తాం: మంత్రి పువ్వాడ

ఖమ్మం జిల్లా మునుపెన్నడు లేనంతగా అద్భుతంగా అభివృద్ధి చెందిందని, రాష్ట్రంలోనే అభివృద్ధి విషయంలో సిద్దిపేట, సిరిసిల్ల తరహాలో దూసుకపోతున్నామని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం వెలుగు ఖిల్లాగా మారిందన్నారు. మన రాష్ట్రమే కాకుండా దేశ, విదేశాల్లో ఉన్నవారు కూడా ప్రభుత్వం అభివృద్ధి అయిన ఖమ్మంను చూసి అశ్చర్యపోతున్నారని అన్నారు. ఆ విధంగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ మనకు సహాకరించారని, వారికి మనందరి తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం జిల్లా మరింత అభివృద్ధి చెందాలంటే ప్రజలందరి ఆశీస్సులు కావాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలందరు బీఆర్ఎస్ కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తారని, పదికిపది స్థానాలను గెలిచి సీఎం కేసీఆర్ కు గిఫ్ట్ ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు.

దేశంలోనే నెంబర్ తెలంగాణ రాష్ట్రం : నామా

దేశంలోనే అభివృద్ధి విషయంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ లో ఉందని, ఏ రాష్ట్రం కూడా ఇలాంటి అద్భుతమైన పథకాలను అమలు చేయలేదని పార్లమెంటరీ పార్టీ నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు కొనియాడారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం పచ్చని తెలంగాణగా, ధాన్యబండారుతెలంగాణగా, బంగారు తెలంగాణగా మారిందని అన్నారు. అలాంటి అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. దేశమే మన రాష్ట్రం వైపు చూస్తుందని, సీఎం కేసీఆర్ పెట్టిన బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. ఖమ్మం జిల్లా మంచి రహదారులను మంజూరు చేయాలని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని కోరగా ఎంపీలకు ఒక్కోక్క రహదారిని పెడుతున్నామని, మీరు అడిగారు కాబట్టి రెండు పెడుతున్నానని చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశానని, అందుకు అద్దగానే రహధారులను మంజూరు చేసిన మంత్రులకు ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు.

దేశమంతా తెలంగాణ వైపు చూస్తోంది : గాయత్రి రవి

భారతదేశంలో కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి విషయంలో, సంక్షేమం విషయంలో దూసుకపోతుంటే యావత్తు దేశం మొత్తం తెలంగాణ అభివృద్ధి వైపు చూస్తున్నారని రాజ్యసభ సభ్యుడు గాయత్రి రవి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే బెస్ట్ రాష్ట్రంగా నిలిచిందని, ఇది మనం చెప్పడం కాదుకానీ బీజేపీ ప్రభుత్వమే చెబుతుందని, ఇప్పటికే పదుల సంఖ్యలో పథకాలకు అవార్డులు కూడా వచ్చిన పరిస్థితిని ప్రజలందరు చూస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వం భారతదేశానికి అవసరమనే విషయాన్ని ఆయా రాష్ట్రాల్లో ఉన్న మాజీ ముఖ్యమంత్రులు, ప్రస్తుత ముఖ్యమంత్రులు చెబుతున్నారని, ఆయన దేశ్ కి నేత గా ఎదగడం అందరికి సంతోషకరమన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ప్రత్యామ్నయ పార్టీగా బీఆర్ఎస్ నిలవబోతుందని స్పష్టం చేశారు.

ాా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రులు

కూసుమంచి మండలం ఈశ్వరమాధారంలో రూ.15 కోట్లతో నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు, అలాగే రాజుపేట నుంచి పెరికసింగారం వరకు డబుల్ బీటీ రోడ్డు కు రూ.15కోట్లు మంజూరు కాగా, ఆ నిర్మాణ పనులకు రాష్ట్ర రోడ్లు %డ% భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధుసుధన్, పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శంకుస్థాపన చేశారు. అలాగే ఖమ్మం రూరల్ మండలంలోని ధనువాయిగూడెం, రామన్నపేట, కామంచికల్, పాపటిపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ33 కోట్లు మంజూరు కాగా ఆ నిర్మాణ పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు.

ఘనంగా స్వాగతం పలికిన కార్యకర్తలు

హైదరాబాద్ నుంచి కూసుమంచి మండలానికి వచ్చిన మంత్రులకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. కూసుమంచి మండలంలోని రాజుపేట వద్ద ఘనంగా స్వాగతం పలకగా, అనంతరం ఖమ్మం రూరల్ మండల వరకు భారీ కార్ల ర్యాలీ నిర్వహించారు. అక్కడ దనువాయి గూడెం సమీపంలో మంత్రులకు ఖమ్మం రూరల్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కోలాట డ్యాన్సులతో అలరించారు. అలాగే మంత్రులను గజమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుకురాకూల నాగభూషణ%శీ%, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, రైతు బంధు కమిటీ కన్వీనర్ నల్లమళ్ళ వెంకటేశ్వరరావు, కల్లూరిగూడె సోసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు, ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్, సర్పంచ్ వెంకటేశ్వరరావు, వాసంశెట్టి అరుణ, ఎంపీటీసీ మోదుగు వీరభద్రం, ఖమ్మం రూరల్ ఎంపీపీ బెల్లం ఉమా, జడ్పీటీసీ ప్రసాద్ తదితరులు హాజరైయ్యారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు.

**గజమాలలతో ఘన స్వాగతం పలికిన మండల పార్టీ కమిటీ.**



**తల్లాడ జనవరి 7 విజయం న్యూస్ :**

తల్లాడ మండలంలో జరుగు పలు అభివృద్ధి కార్యక్రమలకు విచ్చేసిన మంత్రులకు, ఎంపీలు , రాజ్యసభ సభ్యులకు, ఏమ్మెల్సీకు,జిల్లా చైర్మన్ కు,డీసీసీబీ చైర్మన్ కు, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో తల్లాడ మండలం బి.ఆర్. యస్ మండల నాయకులు, గ్రామ, పట్టణ, ప్రజా ప్రతినిధులు, తల్లాడ జిఎన్ ఆర్ గార్డెన్ నుంచి తల్లాడ మల్లారం-గంగిదేవి పాడు రోడ్ వరకు భారీ మోటార్ సైకిల్స్ తో గణ స్వాగతం పలికారు. తల్లాడ మండల పరిధిలోని మల్లారం -గంగిదేవిపాడు రోడ్ 9 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన రోడ్డు మార్గానికి కుర్నవల్లి - ఉమ్మడి దేవర పల్లి రోడ్ 6 కోట్ల 40 లక్షల వ్యయంతో రెండు రోడ్లకు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామ నాగేశ్వరావు, రాజ్య సభ సభ్యులు, బండి పార్థ సారధి రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర,బి. ఆర్. యస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధు , జిల్లా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్,డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం విద్యుత్ స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో మంత్రులు ఎమ్మెల్యేలు పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఉమా మహేశ్వర రావు,సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్మన్ కుసు%శీ%పూడి మహేష్, ఎంపీపీ దొడ్డ శ్రీనివాస రావు,జడ్పీటీసీ దిరిసాల ప్రమీల,బి. ఆర్. యస్ మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహన్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి భద్ర రాజు, తహసిల్దార్ శ్రీలత, మండల అభివృద్ధి అధికారి రవీంద్ర రెడ్డి, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, ఏసిపి రెహమాన్, సీఐ సురేష్, ఎస్సై పి. సురేష్, తల్లాడ ఈవో ఉమ, వ్యవసాయ అధికారి తాజుద్దీన్, అశోక్, బి.ఆర్. యస్ పట్టణ అధ్యక్షులు జి.వి. ఆర్, మోదుగు ఆశీర్వాదం,సర్పంచ్లు తూము శ్రీనివాస రావు, జొన్నలగడ్డ కిరణ్ బాబు, అయిలురి లక్ష్మి,ఓబుళ సీతారామిరెడ్డి, కోసూరి. నరసింహారావు,వరపర్ల ఉమ ఉదయ్, ఎంపీటీసీ చల్ల తిరుమల దేవి,మాజీ ఎంపీపీ కాంపెల్లి రాము, మాజీ జడ్పీటీసీ ముకర ప్రసాద్,బి. ఆర్. యస్ మండల ఉపాధ్యక్షుడులు చల్ల నాగులు, వార్డు మెంబెర్ తేల్లూరి. రఘు,బి. ఆర్. యస్ మండల యూత్ అధ్యక్షులు శీలం. శ్రీనివాస రెడ్డి,బి.ఆర్.యస్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు దూపాటి నరేష్ రాజు, ప్రధాన కార్యదర్శి కంపాటి శశికుమార్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు దేగల సురేష్ తదితరులు పాల్గొన్నారు



## వైద్య ఖర్చులకు సహాయం అందించిన జనం కోసం మనం.



**మణుగూరు జనవరి 6 (విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా....మణుగూరు మండలపరిధిలో నీ అశోక్ నగర్ ప్రాంతానికి చెందిన శనిగరపు స్వరూప 12సంవత్సరాలక్రితం భర్తను కోల్పోయి ఇద్దరు కూతుర్లను చదివిన్చుకుంటూ జీవిస్తున్నారు, తన పెద్దకూతురు గుండె జబ్బు తో బాధపడుతుంది తనని హాస్పిటల్ కి తిప్పుతున్న క్రమంలో తనకు బోన్ ఇన్ఫెక్షన్ వచ్చి ఇద్దరం మంచానికే పరిమితం అయి ఏ పని చేసుకోలేని పరిస్థితి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో పాపని రెండు రోజుల క్రితం ఖమ్మంలోని కిమ్స్ హాస్పిటల్ లో చూపించారు . వారి పరిస్థితి క్రిటికల్ గా ఉంది హైదరాబాద్ తీసుకొని వెళ్ళమని చెప్పారు, కనీసం దారి ఖర్చులకు కూడ లేక ఇబ్బంది పడుతున్నారు అని తెలిసి స్పందించిన మణుగూరు పట్టణానికి చెందిన జనం కోసం మనం స్వచ్ఛంద సంస్థ వైద్య ఖర్చులకు పదివేల రూపాయలను సహాయంగా అందించారు .ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ గూడూరు కృష్ణారెడ్డి, సభ్యులు పునాటి ప్రసాద్, కృష్ణరాజు, నాగేంద్ర పాల్గొన్నారు .

# షర్మిల పీఏ నంద్యాల రవీందర్ రెడ్డి ని సన్మానించిన వైఎస్ఆర్ సీపీ నాయకులు



**కూసుమంచి జనవరి 06(విజయం న్యూస్)**

పాలేరు బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యక్తిగత సహాయకులు నంద్యాల రవీందర్ రెడ్డిని వైఎస్ఆర్ టీపీ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి,బొకే అందజేసి ఘనంగా సన్మానించారు. వచ్చే ఎన్నికలలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అభ్యర్థి షర్మిల గెలుపుకు తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తామని నాయకులు, కార్యకర్తలు అన్నారు.రవిందర్ రెడ్డి మాట్లాడుతూ... కేసీఆర్ తో తెలంగాణ ప్రజలకు ఎటువంటి న్యాయం జరగలేదని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఒక్క మాట కూడా నిలబెట్టుకోలేదని అన్నారామే. రుణమాఫీ దగ్గర నుంచి ఇంటికో ఉద్యోగం వరకు ప్రతి మాట మోసమే అని విమర్శించారు. ఉద్యోగాలు లేవు, నోటిఫికేషన్ లేవు అంటే హమాలి పని చేసుకోండని కేసీఆర్ అంటున్నారని ఆయన అన్నారు. పెద్ద కొడుకు అని చెప్పిన కేసీఆర్ ఇంట్లో ఒకరికే పెన్షన్ ఇస్తున్నారని విమర్శించారు. ఒకరు బతకండి, ఒకరు చావండి అని చెప్తున్నారన్నారు. వైఎస్ఆర్ హయాంలో రేషన్ కింద నిత్యావసర వస్తువులు ఇచ్చేవారని, ఇప్పుడు దొడ్డు బియ్యం ఇస్తూ సీఎం కేసీఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. వెల్ఫేర్ హాస్టళ్లలో పురుగులు పట్టిన అన్నం పెడుతున్నారని మండిపడ్డారు.పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలు భారీగా పెంచేశారని నంద్యాల రవీందర్ రెడ్డి ఆరోపించారు. వంట సరుకులు పెంచి మహిళల ఉసురు పోసుకుంటున్నారన్నారు. వైఎస్ఆర్ ఉన్నప్పుడు గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెరిగితే ప్రభుత్వం భరించేలా చేశారన్నారు. నాయకుడు అంటే వైఎస్ఆర్ అని ఆయన చెప్పారు. బతికినంత కాలం ప్రజల కోసమే బతికారని, ప్రజల కోసమే చనిపోయారన్నారు. ఇప్పుడు ప్రజల పక్షాన కొట్లాడే పార్టీ లేనే లేదన్నారు. 8 ఏళ్లుగా కేసీఆర్ ను ప్రశ్నించే పార్టీ లేకుండా పోయిందని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు సైతం ప్రజలను మోసం చేశాయన్నారు. ప్రజల కోసం ప్రజల పక్షాన నిలబడటం కోసం వైఎస్ఆర్ టీపీ పార్టీ రాజన్న కూతురు షర్మిలమ్మ పెట్టిందన్నారు. వైఎస్సార్ సంక్షేమ పాలన ప్రతి గడపకు షర్మిల అందిస్తారని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలోబాణోతు కిషోర్,బొమ్మగాని ఉపేందర్, గరిణె.నాగేశ్వరరావు, కొక్కిరేణి రమేష్, బొమ్మగాని శ్రీను, బోడపట్ల నరేష్, సల్వాది వేణు, షేక్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# అన్నం ఫౌండేషన్ అక్రమాలను అరికట్టాలి

**-అక్రమాలు బయటకు రాకుండా కిడ్నాప్, దాడి**

**-అన్నం శ్రీనివాస్ తో నాకు ప్రాణహాని ఉంది.**

**- విలేకరుల సమావేశంలో బాధితుడు మాడిశెట్టి ఓం ప్రకాష్**

ఖమ్మం, జనవరి 6(విజయంన్యూస్): అన్నం ఫౌండేషన్ లో సేవా ముసుగులో అనేక అక్రమాలు జరుగుతున్నాయని, వాటిని బయట పెడతాననే ఉద్దేశ్యంతో నన్ను కిడ్నాప్ చేసి తీవ్రంగా కొట్టి చంపేందుకు ప్రయత్నించారని ఖమ్మం రోటరీనగర్లో నివాస ముంటున్న మాడిశెట్టి ఓంప్రకాష్ ఆరోపించాడు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అన్నం పౌండేషన్ అభివృద్ధి కోసం, జనాభా సేకరణ కోసం బస్టాండ్, రైల్వే స్టేషన్లలో అనాధలుగా, వికలాంగులుగా, ఒంటరి మహిళలను, భిక్షాటన చేసేవారిని రాత్రివేళ బలవంతంగా అన్నం పౌండేషన్ కి తీసుకొని వచ్చి వారిని కొట్టి, చిత్ర హింసలకు గురిచేసి మతిస్థిమితం లేనివారిగా చిత్రీకరించి అన్నం ఫౌండేషన్ పేరుతో వారికి సేవ సేస్తున్నట్టు అధికారులు, మీడియా, బయటవారికి తెలియజేస్తున్న అన్నం శ్రీనివాస్ పై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరాడు. అన్నం శ్రీనివాస్ చాలా కాలం నుండి తెలుసని అప్పుడప్పుడు సేవా కార్యక్రమాలకు వాలంటేరుగా వెళ్లే వాడినని, అనాదలుగా తీసుకొచ్చిన వారిని కాళ్ళు, చేతులు కట్టి తీవ్రంగా కొడుతుంటే ఆ వీడియోలు తీయడం జరిగిందని, వాళ్ళు కూడా వీడియోలు తీసేవారని ఆరోపించాడు. ఎదురు తిరిగిన అనాదలను కొట్టి హింసించే క్రమంలో చనిపోతే అనాధ శవాలుగా దహన సంస్కారాలు చేసి మంచివాడిగా పేరు తెచ్చుకుంటున్నాడని ఆరోపించాడు. గతంలో ఓ ఇద్దరు వ్యక్తులు అన్నం శ్రీనివాస్ తో గొడవపడి వారిపై కేసుపెట్టి జైలుకు పంపించడం జరిగింది.



వారు బయటకు వచ్చిన తర్వాత నాతో మాట్లాడింది అన్నం శ్రీనివాస్ చూసి నా దగ్గర ఉన్న వీడియోలు వారికిచ్చి బయట పెడతాననే అనుమానంతో డిసెంబర్ 29 గొల్లగూడెంలో రూములో ఉన్న నన్ను శ్రీనివాస్ తో పాటు ముగ్గురు వ్యక్తులు కిడ్నాప్ చేసి వారి కారులో తీసుకెళ్లి రూములు మారుస్తూ చిత్రహింసలకు గురిచేసి చంపాలని చూడగా మా బంధువులు రావడంతో బతికి బయట పడ్డానని, నాకు ప్రాణహాని ఉందని కాపాడాలని అధికారులను వేడుకున్నాడు. మేరు కుల సంఘం జిల్లా అధ్యక్షుడు సిద్దినేని బోస్ మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు అన్నం శ్రీనివాస్ పై కేసు నమోదుచేసి అరెస్ట్ చేయకుండా తాత్సారం చేయడం పలు అనుమానాలకు దారితీస్తుందని, వెంటనే అరెస్ట్ చేసి, అన్నం పౌండేషన్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి అన్నం ఫౌండేషన్ లో ఉన్న అనాథలను వికలాంగులను కాపాడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జానకిరామయ్య, కుమార్, హరిగోపాల్, వెంకటేశ్వర్లు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# దళిత లాయర్ కుటుంబం పై దాడి చేయడం అమానుషం.

**రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి.**

**(ఖమ్మం-విజయంన్యూస్):**


ఇటీవలే ఓ ప్రైవేట్ అపార్ట్మెంట్లో దళిత లాయర్ గోపోజు మోజెస్ క్రిస్టఫర్ - అనురాధ దంపతుల పై జరిగిన దాడినీ ఖండిస్తూ శనివారం ఉదయం 10 గంటలకు అంబేద్కర్ భవనంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మరియు ప్రజా సంఘాలు, ఆల్ పార్టీస్ నేతలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఆధిపత్య కులాలు ఈ విధంగా దాడులు చేయడం సరైనది కాదని అన్నారు. వారి తండ్రి ఎక్స్ సర్వీస్ మెన్ అని అలాగే వీళ్ళు న్యాయ వ్యవస్థకు సంబంధించిన వ్యక్తులు కనుక వారిని కాపాడు కోవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అని సూచించారు. అగ్రకులం అనే అహంకారంతో భౌతిక దాడులు చేస్తు ఉంటే చూస్తూ ఊరుకోమని అన్నారు. ఈ సమాజంలో దళిత లాయర్లకే రక్షణ లేకుంటే సామాన్యుల పరిస్థితేంటి అని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం కలగజేసుకుని వారికి తగిన న్యాయం చేసి నిందితులను తక్షణమే శిక్షించాలని కోరారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ కెవి కృష్ణారావు, గుంతేటి వీరభద్రం, విజయ్, ప్రభాకర్, శ్రీను, ఎస్.కె నజీమా, అబ్దుల్ రహమాన్, భద్రు నాయక్, ఉపేంద్ర, సతీష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న చిన్నపరెడ్డి

**రక్తదానం చేశాడు ప్రాణదాతగా నిలిచాడు..**

**-అభినందిస్తున్న మండల ప్రజలు.**



**బూర్గంపహాడ్, డిసెంబర్ 06(విజయం న్యూస్ )**

సోంపల్లి గ్రామానికి చెందిన అశ్విని అనే మహిళకు ఆపరేషన్ కు గంట ముందు బాదిత కుటుంబం వారు రక్తం అవసరమని బంజరు గ్రామానికి చెందిన కే.చిన్నప రెడ్డి కి సమాచారం అందించడంతో తన పనులను వాయిదా వేసుకుని వెంటనే భద్రాచలం ఏరియా హాస్పిటల్ వెళ్లి రక్తం అందించి మానవత్వం చాటుకున్నారు. దీంతో 13వ సారి రక్తదానం చేసి ప్రాణదాత గా మిగిలిపోయాడు. చిన్నపరెడ్డి స్పందించిన తీరుకు మండల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.ఇటీవల కాలంలో మొరంపల్లి బంజరు గ్రామంలో ఏర్పాటు చేసిన చేయూత ట్రస్టులో చిన్నపరెడ్డి లాంటి వారు ట్రస్ట్ సభ్యుడు ఉండటం ట్రస్ట్ అదృష్టమని ట్రస్ట్ వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. మానవసేవే మాధవ సేవగా భావిస్తూ యువకులు రక్తదానం చేయడం పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

# సివిల్ సప్లై అధికారుల దాడులలో, 20 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం.



**అశ్వాపురం, జనవరి 6,(విజయం న్యూస్)**

మండల కేంద్రంలో సివిల్ సప్లై అధికారులు శుక్రవారం డొమెస్టిక్ సిలిండర్లు వినియోగిస్తున్నహెూటల్, రెస్టారెంట్లపై దాడులు నిర్వహించి 20 సిలిండర్ల ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై అధికారులు మాట్లాడుతూహెూటల్ లో వంట గ్యాస్ కు వాడవలసిన గ్యాస్ సిలిండర్ల ను కమర్షియల్ గా వాడటం చట్టరీత్యా నేరమని, వంట గ్యాస్ సిలిండర్ల వినియోగంలో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సివిల్ సప్లై డిటి సుంకరి శ్రీనివాస్, పాల్వంచ డిటి సోయం కృష్ణ, భద్రాచలం డిటి కె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మండలంలో మానవత్వం చాటుకున్న దోసపాటి.

అశ్వాపురం, జనవరి 6,(విజయం న్యూస్) మండలంలోని ఎలకలగూడెం గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన కలేటి నాగేశ్వరావు పూరిల్లు శుక్రవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్దం అయింది. ప్రమాదంలో రూ 50 వేల నగదు, 10 క్వింటాళ్ల పత్తి, పిల్లల సర్టిఫికేట్లు, సామాన్లు పూర్తిగా దగ్దం అయ్యాయి అనే విషయం తెలుసుకున్న దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, శివకామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చే శ్వర రావు బాధిత కుటుంబానికి బట్టలు, వంట పాత్రలు, బియ్యం నిత్యావసర వస్తువులు వితరణగా అందజేశారు.వారితో పాటు ప్రముఖ న్యాయవాది గురుకృష్ణ గారు రూ1500 నగదును, 25 కేజీల బియ్యం అందజేశారు..ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కలేటి నరసింహారావు,ఇస్లావత్ నాగ, జగదాంబ స్వీట్స్ నిర్వాహకులు బావ్ సింగ్ రాథోడ్, శివకామేశ్వరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు





**మణుగూరు జనవరి 6 (విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఈ. బయ్యారం క్రాస్ రోడ్ నందు ఏర్పాటుచేసిన భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లా స్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గ్రామీణ క్రీడలను ప్రోత్సహించి క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేదెందుకు ప్రభుత్వం పట్టణాలకు ఊరికో అట స్థలాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు, రకరకాల క్రీడలను ఆడుకోవచ్చని అన్నారు, ఒక్కొక్క క్రీడా ప్రాంగణానికి ఎకరం నుంచి ఎకరంన్నర స్థలాన్ని నిర్మాణం చేసుకోవడం జరిగింది అన్నారు, క్రీడల వలన శారీరిక దృఢత్వం మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు, అదేవిధంగా ప్రజలందరూ క్రీడ మైదానాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు, ఏజెన్సీ ప్రాంతంలోని యువత చదువుతోపాటు క్రీడలలో రాణించి తమ ప్రాంతానికి మన జిల్లాకి మంచి పేరు తీసుకు రావాలనే ఉద్దేశంతో పినపాక మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రెండు జిల్లాల మెగా వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాటు చేసినందుకు ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులను వారి ప్రత్యేకంగా అభినందించారు, నేటితరం యువత విద్యతో పాటు క్రీడారంగలలో రాణిస్తు ఉన్నత శిఖరాలను అవరోదించాలని పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, బి ఆర్ ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ ముఖ్య నాయకులు, క్రీడాకారులు, నిర్వాహకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ కదిలిన పువ్వాడ..

**అనేక సమస్యలు తక్షణ పరిష్కారం..**

**సుదీర్ఘ సమస్యలు సైతం తక్షణ పరిష్కారం అవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు.**










**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ప్రజా సమస్యల తక్షణ పరిష్కరిష్కారమే వాడ వాడ పువ్వాడ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం నగరం 50వ డివిజన్ నందు మంత్రి ఉదయం 6.00 గంటలకే అధికారులతో కలిసి వీధుల్లోని సైడ్ డ్రైన్స్, రోడ్లు, ఇంటి పరిసరాలను ఇంటింటికి తిరిగి సమస్యలను స్వయంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజలను కలిసి వారి క్షేమ సమాచారం తెలుసుకుని డివిజన్లలో ఎదుర్కొనే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ నీరు, డ్రైనేజ్, సమస్యలను ప్రధానంగా మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే త్రాగునీరు, డ్రైనేజి సమస్యలను పరిష్కరించాలని పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నగరంలోని ప్రతి డివిజన్లో విశాలమైన రోడ్లు, సైడ్ డ్రైన్స్, పార్కులు, సెంట్రల్ లైటింగ్ను ఏర్పాటు చేసుకోని నగరాన్ని సుందర నగరంగా అభివృద్ధి పర్చడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు లబ్ధిదారులకు అందుతున్నాయా అని నేరుగా మంత్రి అడిగి తెలుసుకున్నారు. సుదీర్ఘ సమస్యలు సైతం తక్షణ పరిష్కారం అవడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీప్రసన్న, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ మల్లీశ్వరీ, పబ్లిక్ హెల్త్ ఇ.ఇ రంజితక్కుమార్, కార్పోరేటర్ రాపర్తి శరత్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వనదేవత లను దర్శించుకున్న ఆదిలాబాద్ ఎంపి సోయం బాబురావు...



తాడ్వాయి జనవరి 06 (విజయం న్యూస్):-

తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను సందర్శించి దర్శించుకున్నారు. మేడారం వచ్చిన భారతీయ జనతా పార్టీ ఆదిలాబాద్ ఎంపి , ములుగు నియోజకవర్గ ఇన్చార్జి సోయం బాబురావు ను పూజారులు పూలమాలలతో సత్కరించి సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు గోవిందరాజుల కు కొబ్బరి కాయలు, పూలు, పండ్లు,పసుపు కుంకుమ, చీరె సారే,బంగారం (బెల్లం) సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా పూజారులు అమ్మవార్ల కండువలతో సన్మానం చేసి అమ్మవార్ల ప్రసాదం అందించారు. అనంతరం బిజెపి పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.మండల అధ్యక్షులు మల్లెల రాంబాబు అధ్యక్షతన వివిధ పార్టీల నుండి 20 మంది నాయకులు ఎంపి సోయం బాబురావు కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సమావేశం లో నాయకులను , కార్యకర్తలను ఉద్దేశించి ఎం పి సోయం బాబురావు మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మేమే ఇస్తున్నాం అని అమాయకమైన ప్రజలకు చెప్పి మోసగిస్తున్నారు. వచ్చే ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం గా ఏర్పడేది మన భారతీయ జనతా పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ , ములుగు జిల్లా కన్వీనర్ సిరికొండ బలరామ్ , జిల్లా ఉపాధ్యక్షులు కొండూరు నరేష్ , తాడ్వాయి మండల అధ్యక్షులు మల్లెల రాంబాబు , కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా హనుమంత రెడ్డి , మండల ఉపాధ్యక్షులు సిద్ధబోయిన పాపారావు , కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు ఇప్ప ప్రకాష్ రావు , మండల ప్రధాన కార్యదర్శి తాల్లపెల్లి లక్ష్మణ్ , గ్రామ భూత్ అధ్యక్షులు వల్లెపు కిరణ్ ,ఆలకుంట చిన్న , మాదరి శ్రీకాంత్ , నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నా

## వైద్య అధికారిని సన్మానించిన ముస్లిం మైనార్టీ మండల శాఖ.



అశ్వాపురం, జనవరి 6, (విజయం న్యూస్):

మండల కేంద్రంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్ర నూతన వైద్య అధికారిని బి సంకీర్తన ను శుక్రవారం బిఆరెఎస్ పార్టీ ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షుడు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సయ్యద్ యాకూబ్ అలీ, ఉపాధ్యక్షులు షేక్ దస్తగిరి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ అహ్మద్, షేక్ అన్సారీ, అబ్దుల్ అజీజ్, అబ్దుల్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రినీ మర్యాద పూర్వకంగా కలిసిన ..మద్దిశెట్టి సామేలు



**సత్తుపల్లి జనవరి 06(విజయం న్యూస్)**

కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి,ఆర్పీఐ పార్టీఅధ్యక్షులు రాందాస్ అథావలె ను సామె లు తన బృందంతో కలసి,పుష్పగుచ్ఛం అం దించి,ఉమ్మడి ఖమ్మం,వరంగల్ జిల్లాల్లో 500 మంది ఇల్లు లేని నిరుపేదలకు పక్కాఇండ్లు, సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు కల్పించాలని,గిరిజన పూజారులకు వేతనా లు కల్పించాలని,ఆదిశగా సంబంధిత అధికా రులకు ఆదేశాలు జారీ చేయాలని కోరటం జరిగింది.అనంతరం తెలంగాణ రాష్ట్రవర్కిం గ్ ప్రెసిడెంట్ గా భాద్యతలు తీసుకున్నందుకు మంత్రి చేత అభినందనలు అందుకోవటం చాలా ఆనందంగా వుంది అని మద్దిసెట్టి విజయం పత్రికతో పంచుకోవటం జరిగింది. ఆయన వెంట నేషనల్ కౌన్సిల్ మెంబర్, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కన్వీనర్ పేరం శివనాగేశ్వరరావు,నేషనల్ కౌన్సిల్ మెంబర్ కొంపల్లి ప్రభుదాస్,ఎండీ.ఫయాజ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.